క్లుప్తంగా

విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి



పెర్కిట్: విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని ఆర్మూర్ ఎస్‌హెచ్‌వో రవికుమార్ అన్నారు. ఆర్మూర్ మండలం మగ్గిడి పాఠశాలలో కొనసాగుతున్న వేసవి వాలీబాల్ శిక్షణ శిబిరాన్ని శుక్రవారం ఆయన సందర్శించారు. ఈసందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ.. విద్యార్థులు ఫోన్‌లు, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. శిబిరానికి రూ.10వేలు అందజేశారు. మధు, క్రీడాకారులు పాల్గొన్నారు.

రోడ్డు పనులు ప్రారంభం



రెంజల్(బోధన్): రెంజల్ నుంచి ఎడపల్లి మండలం బ్రాహ్మణపల్లి వరకు గల బందల్ల, మాసపురం రోడ్డు పనులను శుక్రవారం మండల కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. నాయకులు మొబిన్‌ఖాన్, సాయిబాబాగౌడ్, మాజీ సర్పంచ్ మర్ల రమేశ్, నాగభూషణంరెడ్డి, శ్రీనివాస్‌యాదవ్, సగ్గు వెంకటి, శ్రీనివాస్, పోచయ్య, సాయరెడ్డి, మోహన్, నర్సయ్య, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ల ఆవిష్కరణ



ఎడపల్లి(బోధన్): విద్యుత్ భద్రత వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం మండలంలోని అన్ని గ్రామాలలో విద్యుత్ ఆదాపై వాల్‌పోస్టర్లను లైన్ ఇన్‌స్పెక్టర్ హైమద్ పాషా, రైతులు ఆవిష్కరించారు. రామకృష్ణ, రైతులు పులి శ్రీనివాస్, యాదవ్, లింగం, సూరిబాబు, విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు

ఓటు హక్కును వినియోగించుకోవాలి



ఆర్మూర్‌టౌన్: పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతిఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి అశోక్ అన్నారు. పట్టణంలో శుక్రవారం ఆయన రోటరీ క్లబ్ ధ్వర్యంలో 'ఓటు ఒక వజ్రాయుధం' అనే కరపత్రాలు ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వయోవృద్ధులు ఇంటి వద్ద నుంచే ఓటు హక్కును వినియోగించుకునే అవకాశాన్ని ఎలక్షన్ కమిషన్ కల్పిస్తుందని, దీన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రోటరీ ప్రతినిధులు విద్యాగోపి, తులసి పట్వారి, సత్యం పాల్గొన్నారు.

ఆలయంలో అన్నదానం



బాల్కొండ: మండల కేంద్రంలోని నిమిషాంబ దేవీ ఆలయంలో శుక్రవారం స్థానిక నకాశీ సంఘం ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు. అంతకుముందు ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు ఓటుతో బుద్ధి చెప్పాలి



బాల్కొండ: అబద్ధపు హామీలతో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి వచ్చే ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెప్పాలని బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. మండలంలోని నాగాపూర్, జలాల్‌పూర్ గ్రామాల్లో శుక్రవారం ఆయన పార్టీ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు కారు గుర్తుకు ఓటు వేయాలని పిలుపునిచ్చారు. నాయకులు బద్దం ప్రవీణ్‌రెడ్డి, దాసరి వెంకటేశ్, లింగాగౌడ్, లింబారెడ్డి, లింబన్న పాల్గొన్నారు.

వేల్పూర్: మండలంలోని రామన్నపేట్ గ్రామంలో శుక్రవారం ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎంపీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌ను గెలిపించాలని కోరారు.

నిఘా నేత్రాలపై నిర్లక్ష్యమేల?

- బోధన్‌లో పనిచేయని సీసీ కెమెరాలు
- పట్టించుకోని అధికారులు



బోధన్‌లో పని చేయని సీసీ కెమెరాలు

బోధన్‌టౌన్(బోధన్): పట్టణంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పనిచేయడం లేదు. ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని చెప్పిన పోలీసులు వాటిని పట్టించుకోకపోవడంతో నిరుపయోగంగా మారాయి. దీంతో పట్టణంలో నిఘా కొరవడిందని పలువురు పేర్కొంటున్నారు.

శాంతిభద్రతల పరిరక్షణకు..

బోధన్ పట్టణం మహారాష్ట్ర, కర్నాటక రాష్ట్రాలకు పక్కనే ఉండడంతో నిఘా పటిష్టంగా ఉండాల్సిందని భావించిన పోలీసులు ప్రధాన కూడళ్ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. అలాగే ప్రధాన కాలనీల్లో ఇంటింటికీ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా పోలీసులు ప్రజలకు అవగాహన కల్పించడంతో పలు కాలనీల్లోని ఇళ్ల వద్ద కూడా స్థానికులు స్వచ్ఛందంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకున్నారు. శాంతి భద్రతలను పరిరక్షించడానికి, కేసుల చేధనలో సత్వర పరిష్కార మార్గాలను చూపించడానికి, అనుమానిత వ్యక్తుల గుర్తింపు సహా పలు ఘటనల్లో నిందితులను గుర్తించడానికి సీసీ కెమెరాలు ఉపయోగపడుతాయి.

82 కెమెరాల్లో పనిచేసేవి 26 మాత్రమే..

పట్టణంలోని ప్రధాన కూడళ్లతోపాటు కాలనీల్లో వద్ద సుమారు 82 కెమెరాలు ఏర్పాటు చేయగా, ప్రస్తుతం వాటిల్లో 26 సీసీ కెమెరాలు మాత్రమే పనిచేస్తున్నాయి. వాటికి కూడా ఇటీవల మరమ్మతులు చేయించారని సమాచారం. సీసీ కెమెరాలు పనిచేయకపోవడంతో గడిచిన 6నెలలుగా పట్టణంలోని అనేక కాలనీల్లో బైక్‌ల చోరీ, చైన్‌స్నాచింగ్ వంటి ఘటనలు చోటుచేసుకున్నాయి. సీసీ కెమెరాలు పనిచేసిఉంటే ఆయా ఘటనల్లో నిందితులను గుర్తించే అవకాశం ఉండేది. ఇప్పటికైనా పోలీసులు పట్టణంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పనిచేసేలా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

మరమ్మతులు చేపడతాం..



బోధన్ పట్టణంలోని ప్రధాన కూడళ్లు, కాలనీలు, సమస్యాత్మక ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పూర్తిస్థాయిలో పనిచేలా చర్యలు చేపడుతాం. ప్రస్తుతానికి 26 కెమెరాలకు మరమ్మతులు చేయించాము. మిగితా వాటికి త్వరలో మరమ్మతులు చేయిస్తాం.

– వీరయ్య, పట్టణ సీఐ, బోధన్

బీజేపీతోనే పేదలకు సంక్షేమ పథకాలు

- పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు యెండల లక్ష్మీ నారాయణ
- పలు గ్రామాల్లో కార్నర్ మీటింగ్‌లు



రుద్రూర్‌లో మాట్లాడుతున్న లక్ష్మీనారాయణ

రుద్రూర్: కేంద్రంలోని బీజేపీతో దేశంలోని పేదలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు యెండెల లక్ష్మీ నారాయణ అన్నారు. రుద్రూర్, కోటగిరి, పోతంగల్ మండల కేంద్రాల్లో శుక్రవారం ఆయన రోడ్‌షో, కార్నర్‌మీటింగ్ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జహీరాబాద్ ఎంపీగా బీబీ పాటిల్‌ను గెలిపించి ప్రజల కోసం పని చేసే ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వాన్ని బల పరచాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమయిందన్నారు. రుద్రూర్, కోటగిరి, పోతంగల్ మండలాల్లోని వివిధ పార్టీల నేతలు యెండల సమక్షంలో బీజేపీలో చేరారు. రామరాజు, అంబం తక్కడ సాయిలు, రాంచరణ్, సుధాకర్ తదితరులు ఉన్నారు. పార్టీ కామారెడ్డి జిల్లా అధ్యక్షురాలు అరుణ తార, జుక్కల్ మాజీ ఎమ్మెల్యే సౌదాగర్ గంగారాం, హరికృష్ణ, అనిల్, ప్రకాష్ పటేల్, సుధాకర్ గౌడ్, నాగం సాయిలు, మక్కయ్య, గజేందర్ పాల్గొన్నారు.

రామారావు స్మారకసభ



నివాళులు అర్పిస్తున్న నాయకులు

పెర్కిట్(ఆర్మూర్): మామిడిపల్లిలో శుక్రవారం అరుణోదయ జిల్లా అధ్యక్షుడు సూరిబాబు అధ్యక్షతన ఉద్యమకారుడు రామారావు ఐదవ స్మారక సభ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు. నాయకులు వర్షా రెడ్డి, మహ్మద్ సమీర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా పోస్టల్ బ్యాలెట్, హోం ఓటింగ్



ఆర్మూర్‌లోని పోలింగ్ కేంద్రంలో పోస్టల్ బ్యాలెట్ పోలింగ్‌ను పరిశీలిస్తున్న అధికారులు



బోధన్‌లో సిబ్బందితో మాట్లాడుతున్న ఆర్డీవో అంబదాస్ రాజేశ్వర్

ఆర్మూర్‌టౌన్/రుద్రూర్/కమ్మర్‌పల్లి/నందిపేట్/బోధన్: ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లో శుక్రవారం పోస్టల్ బ్యాలెట్, ఓట్ ఫ్రం ఓటింగ్ ప్రశాంతంగా కొనసాగాయి. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు వికాలాంగులకు, 85 సంవత్సరాలు దాటిన వయోవృద్ధులకు హోమ్ ఓటింగ్‌ను నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. ఆర్మూర్ నియెజక వర్గంలో మొత్తం 390మంది వికలాంగులు, వృద్ధులు హోమ్ ఓటింగ్ కోసం పేర్లను నమోదు చేసుకున్నారని పేర్కొన్నారు. వారికి ఎన్నికల నిబంధనల ప్రకారం ఇంటివద్దనే ఎన్నికల అధికారులు పోలీస్ బందోబస్తు, వివిధ పార్టీ నాయకుల పర్యవేక్షణలో పోలింగ్ పారదర్శకంగా నిర్వహించారు. మరో రెండు రోజుల పాటు హోమ్ ఓటింగ్ ఉంటుందని, అలాగే ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ ఓటు నమోదు ఈనెల 8 వరకు ఉంటుందన్నారు.



ఆర్మూర్‌లో ఓటు వేస్తున్న వృద్ధుడు

నందిపేట మండలంలో 86 మంది ఓట్ ఫ్రమ్ హోమ్ సదుపాయాన్ని వినియోగించు కుంటున్నారని తహసీల్దార్ ఆనంద్‌కుమార్ తెలిపారు. రుద్రూర్ మండలంలో 32 మంది 85 ఏళ్లకు పైబడిన వృద్ధులు, దివ్యాంగ ఓటర్లు ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. కమ్మర్‌పల్లి మండలంలో 30 మంది హోమ్ ఓటింగ్‌కు నమోదు చేసుకున్నారు. బోధన్ నియోజకవర్గం పరిధిలో 85 ఏళ్లు పైబడిన వయోవృద్ధులు 123 మంది, దివ్యాంగులు 111 మంది ఉన్నారు. వీరి ఓటును స్వీకరించేందు కు 8 బృందాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. పోలింగ్ ప్రకియను ఆర్మూర్, బోధన్ ఆర్డీవోలు రాజాగౌడ్, అంబదాస్ రాజేశ్వర్ ఆయా మండలాల అధికారులు పరిశీలించారు.



అక్బర్‌నగర్‌లో ఓటు వేస్తున్న వృద్ధురాలు



కమ్మర్‌పల్లిలో..

రోజంతా సైరన్ శబ్దం

- రైల్వే గేటు పడుతుందేమోనని బోధన్ ప్రజల ఆందోళన
- ఎట్టకేలకు మరమ్మతులు చేసిన రైల్వే అధికారులు



బోధన్‌లోని గాంధీ పార్క్ వద్ద రైల్వే గేట్‌కు మరమ్మతులు చేస్తున్న సిబ్బంది

బోధన్ టౌన్: రైల్వే గేట్ పడేటప్పుడు వచ్చే శబ్దం రోజంతా రావడంతో బోధన్ ప్రజలు ఇబ్బందులు పడ్డారు. బోధన్ గాంధీ పార్కు రైల్వే స్టేషన్ వద్ద గల రైల్వే గేట్‌ను గురువారం రాత్రి ఆర్టీసీ బస్సు ఢీకొన్న విషయం తెలిసిందే. ప్రమాదంలో గేట్ కిందపడిపోయింది. దీంతో గేట్ పడుతున్నప్పుడు వచ్చే సైరన్ గురువారం రాత్రి నుంచి శుక్రవారం సాయంత్రం నాలుగు గంటల వరకు వచ్చింది. శబ్దం రావడంతో గేట్ పడుతుందేమోనని వాహనదారులు ఆందోళనతో వేగంగా నడిపారు. రాత్రి నుంచి సైరన్ మోగడంతో ఇబ్బంది పడ్డ స్థానికులు రైల్వే అధికారులకు సమాచారం అందించారు. స్పందించిన రైల్వే అధికారులు ఎట్టకేలకు మరమ్మతులు చేశారు. కాగా రైల్వే గేట్‌ను ఢీకొట్టిన ఆర్టీసీ బస్సు డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు నిజామాబాద్ ఆర్‌పీఎఫ్ సీఐ సుబ్బారెడ్డి తెలిపారు. బస్సును సీజ్ చేస్తామన్నారు.

సంక్షిప్తం

ఉత్తమ విద్యార్థులకు సన్మానం



నందిపేట్(ఆర్మూర్): మండలంలోని తల్వేద ప్రభుత్వ పాఠశాలలోని పలువురు విద్యార్థులు పదో తరగతి ఫలితాలలో 10జీపీఏ సాధించారు. ఈసందర్భంగా శుక్రవారం విద్యార్థులకు గ్రామకమిటీ ఆధ్వర్యంలో సన్మానం నిర్వహించారు. హెచ్‌ఎం మోహన్, వీడీసీ ప్రతినిధులు సాయరెడ్డి, సాయన్న, గంగాధర్‌గౌడ్, మైఖేల్, రామచందర్ పాల్గొన్నారు.

నేడు రెంజల్ మండల సమావేశం

రెంజల్(బోధన్): రెంజల్ మండల సర్వసభ్య సమావేశాన్ని శనివారం నిర్వహిస్తున్నట్లు ఇన్‌చార్జి ఎంపీడీవో శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ లోలపు రజని అధ్యక్షతన నిర్వహించే సమావేశానికి మండలంలోని ఎంపీటీసీలు, అధికారులు సకాలంలో హాజరుకావాలని సూచించారు.

ఆలూర్ మండలంలో..

పెర్కిట్(ఆర్మూర్): ఆలూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులు పదో తరగతి ఫలితాలలో 10జీపీఏ సాధించారు. ఈసందర్భంగా శుక్రవారం వారిని జిల్లాకేంద్రంలో డీఈవో దుర్గాప్రసాద్ అభినందించారు. హెచ్‌ఎం నరేందర్, విద్యార్థులున్నారు.

రేపు బుద్దె రాజేశ్వర్ సంస్మరణ సభ

బోధన్: సాలూర మండల కేంద్రంలోని టీటీడీ కళ్యాణ మండపంలో ఆదివారం ఉదయం సీనియర్ నాయకుడు, బోధన్ ఎంపీపీ బుద్దె సావిత్రి భర్త రాజేశ్వర్ సంస్మరణ సభ నిర్వహించాలని గ్రామస్తులు నిర్ణయించారు. ఈమేరకు శుక్రవారం సాలూర గ్రామంలో సమావేశం నిర్వహించి ఏర్పాట్లపై చర్చించారు. పార్టీలకతీతంగా సంస్మరణ సభను నిర్వహించనున్నారు.

రాజేందర్ వర్ధంతిసభ



ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని కుమార్ నారాయణ భవన్‌లో శుక్రవారం సీపీఐఎంఎల్ మాస్‌లైన్ ఆధ్వర్యంలో ఉద్యమ నాయకుడు రాజేందర్ వర్ధంతి సభ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. నాయకులు ప్రభాకర్, దేవారం, రమేష్, నరేందర్, అనిస్, రాజన్న, దామోదర్ పాల్గొన్నారు.

పొలిటికల్ కార్నర్.. ప్రచార పర్వం

జోరుగా కాంగ్రెస్ శ్రేణుల ప్రచారం



నందిపేట్(ఆర్మూర్): మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం కాంగ్రెస్ నాయకులు ఎన్నికల ప్రచారం జోరుగా నిర్వహించారు. మండలంలోని శాపూర్, జోర్‌పూర్, బాద్గుణ గ్రామాలలో ఉపాధి హామి కూలీల వద్దకు వారు వెళ్లి ప్రచారం నిర్వహించారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించి, పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి జీవన్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పెంట ఇంద్రుడు, నాయకులు మహిపాల్, వెంకటేష్, ఇసూబ్, లక్ష్మినారాయణ, మాన్సూర్ భూమేష్, ముత్యం, లక్ష్మినారాయణ, గంగారెడ్డి, భూమేష్ పాల్గొన్నారు.

రెంజల్ మండలంలో..



రెంజల్(బోధన్): మండలంలోని బోర్గాం, బాగేపల్లి, కిసాన్‌తండా గ్రామాల్లో శుక్రవారం మండల కాంగ్రెస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్టీ అభ్యర్థి జీవన్‌రెడ్డికి ఓటేసి గెలిపించాలని కోరారు. మొబిన్‌ఖాన్, నాగభూషణంరెడ్డి, సాయరెడ్డి, సాయిబాబాగౌడ్, ధనుంజయ్, రాములు, సురేందర్‌గౌడ్ పాల్గొన్నారు.

జైతాపూర్‌లో..

ఎడపల్లి(బోధన్): మండలం జైతాపూర్ గ్రామంలో శుక్రవారం కాంగ్రెస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఉపాధిహామీ కూలీల వద్దకు వారు వెళ్లి ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరారు. నాయకులు పులి శ్రీనివాస్‌రావు, సూరిబాబు, భాస్కర్ రెడ్డి, లింగం, ఎల్లయ్య యాదవ్, ఇర్ఫాన్ ఖాన్, బొబ్బిలి శ్రీనివాస్, రవి, సూర్యకాంత్ ఉన్నారు.

కాంగ్రెస్ హామీలను నమ్మొద్దు



నందిపేట్(ఆర్మూర్): కాంగ్రెస్ పార్టీ మోసపూరితమైన హామీలను ప్రజలు నమ్మవద్దని ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి అన్నారు. మండలంలోని వన్నెల్ కే, కుద్వాన్‌పూర్, సిద్దాపూర్ గ్రామాలలో శుక్రవారం ఆయన ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఎన్నికల్లో బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌ను గెలిపించాలని కోరారు. ఎంపీపీ వాకిడీ సంతోష్‌రెడ్డి, జెడ్పీటీసీ ఎర్రం ముత్యం, పీఏసీఎస్ చైర్మన్ కార్తిక్‌రెడ్డి, కృష్ణరెడ్డి, సాగర్, భరత్, ప్రవీన్‌గౌడ్, దినేష్ పాల్గొన్నారు.

ముప్కాల్ మండలంలో..



బాల్కొండ: ముప్కాల్ మండల కేంద్రంలో శుక్రవారం బీఆర్‌ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌ను గెలిపించాలని వారు కోరారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. ముస్కు భూమేశ్వర్, నాయకులు సామ వెంకట్‌రెడ్డి, పెంటు గంగాధర్, చిలుక గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో..



నవీపేట: మండల కేంద్రంలో శుక్రవారం బీజేపీకి మద్దతుగా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎస్సీ వర్గీకరణకు బీజేపీ అనుకూలంగా ఉందని, ఎంపీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి అర్వింద్‌ను గెలిపించాలని వారు ప్రజలను కోరారు. నాయకులు లక్ష్మిగారి భూమయ్య, మానికొల్ల గంగాధర్, వెల్మల సంజీవ్, శేఖర్, గణేష్, సాయిలు, లక్ష్మన్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక



ఆర్మూర్: పట్టణంలోని పద్మశాలీ సంఘ నాయకులు శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి రాష్ట్ర మైనింగ్ కార్పొరేషన్ చైర్మన్, మాజీ విప్ ఈరవత్రి అనిల్, కాంగ్రెస్ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి వినయ్‌రెడ్డి కాంగ్రెస్ కండువాలు కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. గుద్దేటి రమేష్, అంబల్ల శ్రీనివాస్, డిష్ రాము, దాసరి సునిల్, పండిత్ పవన్, సాయిబాబాగౌడ్, శాల ప్రసాద్, మురళి, సదాశివ్, మహమూద్‌అలీ, రవి, అజ్జుబాయ్, రాజు, చిట్టిరెడ్డి పాల్గొన్నారు.

బీజేపీలోకి పలువురు..



బోధన్: మండలంలోని తాజా మాజీ గ్రామ సర్పంచ్‌లు, బీఆర్‌ఎస్, కాంగ్రెస్ నాయకులు శుక్రవారం బీజేపీలో చేరారు. నిజామాబాద్‌లో వారికి ఎంపీ అర్వింద్ పార్టీ కండువా కప్పి బీజేపీలోకి ఆహ్వానించారు. నాయకులు మేడపాటి ప్రకాష్ రెడ్డి, వడ్డి మోహన్ రెడ్డి, సిర్ప సుదర్శన్, గంగాధర్, రాధాక్రిష్ణ, కుర్మే సురేందర్, లక్ష్మణ్‌గౌడ్, బాబురావు, శ్రీనివాస్ గౌడ్, గోపి, హన్మాండ్లు, నవాతే సత్యనారాయణ, సాయిలు,కృష్ణా, సుధాకర్, సురేందర్ తదితరులు ఉన్నారు.

'ప్రజాసేవకే రాజకీయాల్లోకి వచ్చా'



మాట్లాడుతున్న ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేశ్‌రెడ్డి

మాక్లూర్: ప్రజాసేవే లక్ష్యంగా రాజకీయాల్లోకి వచ్చానని, అధికార ముసుగులో అక్రమాలకు పాల్పడే బుద్ధి తనకు లేదని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేశ్ రెడ్డి అన్నారు. మండలంలోని గొట్టిముక్కల, అమ్రాద్, ముత్యంపల్లి గ్రామాలలో శుక్రవారం ఆయన చాయ్ పే చర్చ కార్యక్రమాలతో పాటు ఉపాధి హామీ కూలీల వద్ద ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అవసరమైతే సొంత డబ్బులను వెచ్చించి నియోజకవర్గంలోని ప్రజల అభ్యున్నతికి పాటుపడుతానన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు నియోజకవర్గంలో పేదలకు 10వేల ఇళ్లు నిర్మించి ఇస్తానని అన్నారు. ఈ నెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేయాలని కోరారు. అంతకుముందు బోర్గాం(కె)కు చెందిన సుమారు 30 మంది యువకులు బీజేపీలో చేరారు. నాయకులు కంచెట్టి గంగాధర్, సురేష్‌నాయక్, ముప్పా గంగారెడ్డి, గంగోనే వినోద్‌కుమార్‌లు పాల్గొన్నారు.

ఖాజీసాబ్‌కు ఘన నివాళి

బాల్కొండ: మండల కేంద్రంలోని బీఆర్‌ఎస్ నేత ఖాజీ సాబ్ హుస్సెమొయినొద్దీన్ అన్సరీ చికిత్స పొందుతూ మృతి చెందాడు. దీంతో శుక్రవారం ఆయన మృతదేహనికి బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి నివాళులు అర్పించారు. మండలంలోని కిసానగర్ ఓ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. బీఆర్‌ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

పోలీసు బలగాల ఫ్లాగ్‌మార్చ్

జక్రాన్‌పల్లి/ఇందల్వాయి: జక్రాన్‌పల్లి మండల కేంద్రంతోపాటు అర్గుల్ గ్రామం, ఇందల్వాయి మండలంలోని గన్నారంలో శుక్రవారం సెంట్రల్ రిజర్వ్ పోలీసులు, స్థానిక పోలీసులు ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. రాబోయే పార్లమెంటరీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఎన్నికలు సజావుగా జరగడానికి, ఓటర్లలో నమ్మకం కలిగే విధంగా కవాతు నిర్వహించారు. డిచ్‌పల్లి సీఐ మల్లేష్, ఎస్సైలు మహేష్ తిరుపతి, మనోజ్ తదితరులు ఉన్నారు.

సినిమాలు తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్(ఆర్మూర్)

స్క్రీన్-1 –	మంజుమ్మల్ బాయ్స్ - 01.05, 7.00 టిల్లు స్క్వేర్ - 4.00, శబరి (తెలుగు) - 10.15
స్క్రీన్-2 –	ప్రసన్నవదనం (తెలుగు)- 12.40, 6.40, 9.45 మంజుమ్మల్ బాయ్స్ - 3.45
స్క్రీన్-3 –	ఆ ఒక్కటీ అడక్కు - 12.30, 3.25, 6.20, 9.15
స్క్రీన్-4 –	బాక్ (తెలుగు)- 12.00, 3.10, 6.20, 9.30

మోదీ హయాంలోనే దేశాభివృద్ధి

- జహీరాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి బీబీపాటిల్



వర్ని: ప్రధాని మోదీ హయాంలోనే దేశంలో అభివృద్ధి జరిగిందని జహీరాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి బీబీపాటిల్ అన్నారు. వర్ని, మోస్రా, చందూర్, మండలాల్లో శుక్రవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికల్లో తనను గెలిపిస్తే జహీరాబాద్ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని వెల్లడించారు. నియోజకవర్గంలో 10 సంవత్సరాల కాలంలో కోట్లాది రూపాయల నిధులు మంజూరు చేయించి పనులు పూర్తి చేయించానని వెల్లడించారు. బోధన్ బీదర్ రైల్వే లైన్ మంజూరు చేయించి అభివృద్ధికి బాటలు వేసినట్లు తెలిపారు. మాజీ ఎమ్మెల్యేలు యెండల లక్ష్మీనారాయణ, అరుణతార, దొరబాబు, శంకర్ పాల్గొన్నారు.